

ప్రజా చైతన్య భారీ బహిరంగ సభను

## విజయవంతం చేయండి

2

keratam.in

కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

www.digital.keratam.in

శనివారం, 19 ఆగష్టు 2023

08

### అర్హులకు సంక్షేమ పథకాలు

# అందేలా చూడాలి

- ఈ నెల 26వ తేదీన కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయం
- భద్రాద్రి జిల్లాకు 4.85లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ధేశం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

అర్హులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర శాఖల ప్రధాన కార్యదర్శులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, నోటరి భూముల క్రమబద్ధీకరణ, బీసి, మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్ధిక సహాయం, 2వ విడత గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశపు హాలు నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26వ తేదీన కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. కోటి వృక్షార్చనలో మన జిల్లాకు కేటాయించిన 4 లక్షల 85 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. మొక్కలు నాటేందుకు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతిలల్లో గుర్తించిన స్థలాల్లో గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు. తెలంగాణకు హరితహారం లక్ష్యాలను ఆగస్టు 26 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతివారం గొర్రెల యూనిట్లు గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, గొర్రెల కొనుగోలు, లబ్ధిదారులకు పంపిణీ, గొర్రెలకు బీమా సౌకర్యం తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. బీసి కులవృత్తుల వారికి ఆర్ధిక సహాయం వివరాలు ఆన్ లైన్ లో నమోదులు చేయాలని చెప్పారు. మైనారిటీలకు ఆర్ధిక సహాయం సంబంధించి మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం శనివారం చెక్కులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని మైనార్టీ సంక్షేమ అధికారికి సూచించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ సంబంధించి జిల్లా కమిటి స్క్రూటినీ పూర్తి చేయాలని చెప్పారు. గృహలక్ష్మి పథక దరఖాస్తుల విచారణ క్షేత్రస్థాయిలో ధృవీకరణ పూర్తి చేయుటలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని, లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి.కిష్టా గౌడ్, జడ్పి సీఈఓ విద్యాలత, డిపిఓ రమాకాంత్, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఎస్సి అభివృద్ధి అధికారి అనసూర్య, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.





ట్రాఫిక్ రూల్స్ పాటించపోతే..

## జరిమానా తప్పదు

- కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ ఆగదు
- తనిఖీల సమయంలో వాహనదారులు సహకరించాలి
- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్
- నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కొరాడా
- మొదటి రోజు 200 వాహనాలు.. తాజాగా మరో 100 వాహనాలు స్వాధీనం
- వాహన యజమానులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్

2

సబ్బండ వర్ణాల సింహం

## సర్వాయి పాపన్న

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- పొంగులేటి క్యాంప్ దకార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

3

## మళ్లీ విజయం బీఆర్ఎస్‌దే..

- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్
- సీఎం కేసీఆర్ పాలనతో యావత్ దేశం తెలంగాణ వైపు చూపు
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు
- లబ్ధిదారులకు కళ్యాణ, లక్ష్మి షాధి ముబారక్ చెక్కులను పంపిణీ

4



## ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే

# జరిమానా తప్పదు

- కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ ఆగదు
- తనిఖీల సమయంలో వాహనాదారులు సహకరించాలి
- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్
- నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కొరాడా
- మొదటి రోజు 200 వాహనాలు.. తాజాగా మరో 100 వాహనాలు స్వాధీనం
- వాహన యజమానులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్






**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కోరాడా ఝుళిపిస్తున్నారు. నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను వెంటనే గుర్తించడం, కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై తిరగకుండా చేసేందుకు కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగనుంది. ఇకనుంచి కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లతో పాటు ప్రధాన రహదారులపై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. కొద్ది రోజుల క్రితం నంబర్ ప్లేట్, నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపర్డ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మొదటి రోజు 200 వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. అనంతరం ఆ వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

**జరిమానా విధిస్తున్నారని..**


జిల్లా కేంద్రం కొత్తగూడెం పరిధిలో ఉన్న ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెంట్ లేకుండా వాహనాలు నడపడం, పరిమితికి మించి వాహనంపై వెళ్లడంతో జరిమానాలు విధిస్తున్నారు. దీంతో చాలా వరకు వాహనదారులు జారిమానాల నుంచి తప్పించు కునేందుకు రిజిస్ట్రేషన్ అయి ఉన్నప్పటికీ కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్‌ను తొలగించడం, ఉన్న నంబర్ ప్లేట్‌ను తిప్పివం చడం, నంబర్ తుడిపివేయడం చేస్తున్నారు. దీనిని అసరాగా తీసుకుని కొంత మంది దొంగతనాలకు పాల్పడినప్పుడు నంబర్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారు. దీంతో చోరీలకు పాల్పడిన వారిని గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. దీనికి తోడు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను గుర్తించడం కూడా కష్టంగా మారుతోంది. దీంతో నేరాలను నియంత్రించ డంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని గుర్తించేందుకు కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

**నేరాల నియంత్రణకే స్పెషల్ డ్రైవ్**

ట్రాఫిక్ ఎస్సై కె నరేష్ మాట్లాడుతూ... నేరాల నియంత్రణకే ఉన్నతాధి కారుల ఆదేశాలతో వాహనాల తనిఖీలు చేపట్టిన ట్లు తెలిపారు. శుక్రవారం తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను పరిశీలించారు. అనంతరం నంబర్ ప్లేట్ లేని, హెల్మెంట్ లేకుండా ప్రయాని స్తూ పట్టుబడిన వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నంబర్ ప్లేట్ లేకుండా, హెల్మెట్ లేకుం డా నడిపిస్తున్న సుమారు 100 బైక్‌లను సీజ్ చేశారు.

**నిరంతరం కొనసాగనున్న ప్రక్రియ..**

మోటార్ వెహికిల్ చట్టం-1988 నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు నంబర్ ప్లేట్ ఉండాలి. తనిఖీల సమయంలో వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్నప్పుడు పట్టుబడితే సెక్షన్ 420 ఐపీసీ కింద కేసు బుక్‌చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, తనిఖీల సమయంలో వాహనాదారలు సహకరించాలని, వాహనాల తనిఖీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టత ఇచ్చారు.




## బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగాకిరణ్

**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగాకిరణ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా చుంచుపల్లిలో ఏర్పటు చేసిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగాకిరణ్ పూలమాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా కె.వి రంగాకిరణ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు సామాజిక, రాజకీయ సమానత్వం కొరకు పాపన్న గౌడ్ చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. ఆనాటి కాలంలోనే అన్నివర్గాలు రాజ్యధికారంలో భాగస్వామి కావాలనే ఆయన ప్రజాస్వామ్య స్ఫూర్తితో పోరాటం చేయడం గొప్పవిషయంని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయ సాధన కొరకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాస్, నాయకులు రవి, భారత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రణవాస్ వన్ హైదరాబాదుపై లేజర్ షో ప్రదర్శన

**హైదరాబాద్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 76 ఏళ్లలో దేశం సాధించిన ప్రగతిని దేశభక్తి నేపథ్యంలో హైదరాబాద్ నగరంలోని ఎత్తైన భవనం ప్రణవాస్ వన్ హైదరాబాదుపై లేజర్ షో రూపంలో ప్రదర్శించారు. బుధవారం పంజాగుట్ట రోడ్, ఎర్రమంజిల్ స్టేషన్ సమీపంలో ఈ స్టన్నింగ్ అండ్ లార్జర్ దేన్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్ లేజర్ షోను అదనపు డీజీపీ, సీఐడీ మహేష్ మురళీధర్ భగవత్ ఆవిష్కరించారు. ప్రణవాస్ వన్ హైదరాబాద్ అనే 75 మీటర్ల ఎత్తైన భవనంపై రంగురంగుల దృశ్యాలను సృష్టించింది. ఐదు నిమిషాల నిడివి గల ఈ ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. స్వాతంత్ర్యం పొందడం నుంచి వేగవంతమైన పురోగతి వరకు ఈ దేశం సాధించిన విజయాలను దేశభక్తి నేపథ్యంలో ప్రదర్శించేందుకు లేజర్ స్క్రీనింగ్ కోసం ప్రణవ వన్ హైదరాబాద్ ఒక కాన్వాస్‌గా మారింది.

## ప్రజా చైతన్య భారీ బహిరంగ సభను

# విజయవంతం చేయండి

- ఈ నెల 23న కొత్తగూడెం క్లబ్ నందు భారీ బహిరంగ సభ
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

ప్రజా చైతన్య భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, ఈ నెల 23న కొత్తగూడెం క్లబ్ నందు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు గల జిల్లా కాంగ్రెస్ కార్యలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి



కృష్ణ మాట్లాడుతూ ఈ నెల తేదీ 23న ప్రజా చైతన్య భారీ బహిరంగ సభను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి, ఏఐసిసి నుండి ముఖ్య నాయకులు పాల్గొంటారు, 23న ఉదయం 10గంటలకు కొత్తగూడెం క్లబ్ నందు ప్రారంభంవుతుంది. కావున కొత్తగూడెం నియోజకవర్గ నుండి పట్టణ, మండలల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, ఐఎన్‌టియూసీ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంస్థలు అందరూ కూడా భారీగా పాల్గొని సభను విజయవంతం చేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పిలుపునిచ్చారు, కార్యక్రమము ముఖ్య ఉద్దేశం రాబోవు ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి, బి.అర్.యస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు అర్దం అయ్యేలా చేయడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏమి చేస్తుంది అర్దం అయ్యేలా చెప్పడం ఇల అనేక విషయాలను గురించి మాటలాడటం జరుగుతుందినీ తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్యా,పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, మైనార్టీ నాయకులు పక్రొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్ణాల సింహం సర్వాయి పాపన్న

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి




**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కొనియాడారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వారి కృషిని, పోషించిన చారిత్రక పాత్రను ఆయన స్మరించుకున్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు. సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అది సాధ్యమని , స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, ఆకునూరి కనకరాజు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు చిమట నాగేశ్వరావు, అయూబ్ ఖాన్, నిరంజన్ రెడ్డి, కమల్, దుర్గా, నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్, సాయి, నరేష్, ఉపేందర్, అజయ్, సతీష్, శేఖర్, నవీన్, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా సాంబశివరావు నేడు ప్రమాణ స్వీకారం

**అభినందనలు తెలిపిన ఎంపిటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ**

**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్‌గా ఎన్నికైన వట్టికొండ సాంబశివరావు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కొల్లు పద్మ మాట్లాడుతూ.. తమ శ్రీనగర్ ప్రాంతానికి చెందిన సాంబశివరావు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్‌గా పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సాంబశివరావు మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా ఎన్నిక చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు, మంత్రి కేటీఆర్‌కు, రైతు సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ పళ్ళ రాజేశ్వర్ రెడ్డికి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎం.గోవర్ధన రావుకు సిఎంఓఏఐ సభ్యుల నివాళి

**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

కార్పొరేట్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ నందు ఎస్ఈ(ఈ అండ్ ఎం)గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణముగా మరణించిన ఎం.గోవర్ధన రావుకి సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సిఎంఓఏఐ తరపున కొర్పోరేట్ ఏరియా నందు పని చేసే అధికారులు, ఉద్యోగులు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ పూలతో నివాళులు అర్పించారు. ఈ సంధర్భముగా ఎస్ఈ(ఈ అండ్ ఎం) ఎం.గోవర్ధన రావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సంతాప కార్యక్రమములో అన్ని డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## అత్తాపూర్‌లో 'హల్దీరామ్' స్టోర్ ప్రారంభం

**హైదరాబాద్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

భారతీయ రెస్టారెంట్స్, స్వీట్స్ అవుట్‌లెట్ 'హల్దీరామ్' కొత్త స్టోర్‌ను హైదరాబాదులోని అత్తాపూర్‌లో హల్దీరామ్ మార్కెటింగ్ హెడ్ (రిటైల్) శుభమ్ శుక్లా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్లా మాట్లాడుతూ అత్తాపూర్‌లోని పిల్లర్ నెంబర్ 181కి సమీపంలో ఉన్న ఈ స్టోర్ కస్టమర్లకు మరపురాని అనుభూతిని అందించనుందన్నారు. హల్దీరామ్ రెస్టారెంట్ భారతీయ వంటకాల రుచులను అందిస్తుందన్నారు. ఇది సంప్రదాయ, కొత్త రుచికరమైన వంటకాల కలయిక అన్నారు. అందరూ ఇష్టపడే, ది రాజ్ కచోరీ, చోలే భాతురే, పానీ పూరీ, పావ్ భాజీ, పాలక్ పట్టా చాట్, చోలే కుల్చా శాండ్‌విచ్ వంటకాలు అందించనున్నామన్నారు. జైన్ ఫుడ్ ఆప్షన్స్‌తో పాటు పిన్నాంజా వంటి కొన్ని రుచికరమైనవి కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అద్భుతమైన వంటకాలన్నీ స్విగ్గీ, జొమాటో ద్వారా మీ ఇంటి వద్దకే డెలివరీ చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు.

# మళ్లీ విజయం బీఆర్ఎస్‌దే..

- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్
- సీఎం కేసీఆర్ పాలనతో యావత్ దేశం తెలంగాణ వైపు చూపు
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు
- లబ్దిదారులకు కళ్యాణ, లక్ష్మి షాధి ముబారక్ చెక్కులను పంపిణీ



**శామ్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

తెలంగాణలో రానున్న ఎన్నికల్లో మళ్లీ విజయం బీఆర్ఎస్‌దేనని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్‌గా నిలిచిందని, సీఎం కేసీఆర్ పాలనతో యావత్ దేశం తెలంగాణ వైపు చూపు ఉందని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు అన్నారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ చెక్కులను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయని, నిరుపేదలకు, బడుగు బలహీన వర్గాలకు పెద్దదిక్కుగా ఉండే సీఎం కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. నిరుపేద తల్లిదండ్రులు తమ కుమార్తెలకు వివాహాలు చేసి అప్పులపాలు కాకుండా.. ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం కేసీఆర్ ఇంటికి పెద్దకొడుకులా మారి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జే.వి.ఎస్ చౌదరి, ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, సొసైటీ వైస్ చైర్మన్ గుంటి జగన్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల సాంబశివరావు, కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, తులసి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపు, కౌన్సిలర్లు, ఎంపీటీసీల జిల్లా సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ, సర్పంచ్ సంగం జిల్లా అధ్యక్షులు బలరాం నాయక్, రైతు సమన్వయకర్తలు వట్టికొండ సాంబశివరావు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పిల్లల సహాయార్థం నిధుల సేకరణ

**హైదరాబాద్, ఆగష్టు18(కెరటం ప్రతినిధి)**

ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థుల కెరీర్ విషయంలో మార్గనిర్దేశం చేసేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను సమకూర్చడమనే ఐసీ3 ఇనిస్టిట్యూట్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా హైదరాబాద్లోని హెచ్ఐసీసీ నోవాటెల్ లో ఈనెల 24న 'కాన్సర్ట్ ఇన్ ది డార్క్: ఐసీ3 ఇనిస్టిట్యూట్ బెనిఫిట్ కాన్సర్ట్' అనే మ్యూజికల్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు ఐసీ3 ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు గణేష్ కోహ్లీ తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు బేగంపేటలోని హైదరాబాదు పబ్లిక్ స్కూల్లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలోనూ జీవితంలో లక్ష్యాన్ని కనుగొనడంలోనూ సహాయపడేందుకు వీలుగా అవసరమైన నిధుల సేకరణ చేపట్టామన్నారు.

ప్రపంచంలోని ఉన్న ఉన్నత పాఠశాలలకు గైడెన్స్, ట్రైనింగ్ అందించే స్వచ్ఛంద ఆధారిత సంస్థ ఐసీ3 ఇనిస్టిట్యూట్ అన్నారు. ఈ బెనిఫిట్ కాన్సర్ట్ లో పియానో విద్వాంసుడు కలైమామణి డాక్టర్ అనిల్ శ్రీనివాసన్, ప్రఖ్యాత బాసిస్ట్ నవీన్ నేపియర్, పెర్కషన్ వాద్యకారుడు కృష్ణ కిషోర్, వరాహ రూపం ఫేమ్ అవార్డు గెలుచుకున్న గాయకుడు సాయి విఘ్నేష్ తమ ప్రతిభను ప్రదర్శిస్తారని తెలిపారు. అందరూ కళ్లకు గంతలు కట్టుకుని వాయిద్యాలు వాయిస్తారన్నారు. ప్రేక్షకులు కూడా కళ్లకు గంతలు కట్టుకుంటారు, కాబట్టి వారు పూర్తిగా అనుభవంలో మునిగిపోతారన్నారు. ఇది విద్యార్థులను కౌన్సెలింగ్ ద్వారా ప్రకాశవంతమైన కాంతి వైపు మార్గనిర్దేశం చేసే ప్రయాణానికి ప్రతీక అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు ప్రమాదకర స్థాయిలో ఉన్నాయన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు మార్గదర్శకత్వం, దిశానిర్దేశం కోసం ఇది ఒక మేల్కొలుపు



పిలుపు అన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) డేటా బాధాకరమైన వాస్తవాన్ని వెల్లడిస్తుందన్నారు. ఇందులో 2021లోనే 13 వేల కంటే ఎక్కువ మంది విద్యార్థుల ఆత్మహత్యలు నమోదయ్యా యన్నా రు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుంటే, 2021లో, భారతదేశంలోని మొత్తం ఆత్మహత్యలలో విద్యా ర్థుల ఆత్మహ త్యలు 8 శాతంగా ఉన్నాయని నివేదిక పేర్కొందన్నారు. ఇది వ్యవసాయంలో నిమగ్నమైన వ్యక్తులు 6.7 శాతంగా ఉందన్నారు.ఈ ఈవెంట్ విద్యార్థుల ఆత్మహత్యలను ఎదుర్కోవడానికి స్థిరమైన చర్యలను పరిశోధించడానికి, గుర్తించడానికి ఐసీ3 ఇన్స్టిట్యూట్ డ్రైవ్‌తో ముడిపడి ఉందన్నారు. ఐసీ3 ఇన్స్టిట్యూట్ భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యల పోకడలు, గణాంకాలపై శ్వేతపత్రాన్ని విడుదల చేసిందన్నారు. అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను అన్వేషి స్తుందన్నారు. గ్లోబల్ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్, మేనేజ్ మెంట్ కన్సల్టింగ్‌లో అవార్డు గెలుచుకున్న నాయకుడు, కాలేజ్ బోర్డ్ ఇండియా గ్లోబల్ అలయన్స్ వ్యవస్థాపక బృందం సభ్యుడు హరీష్ మీనన్ అధ్యక్షతన "విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడం: పరిశోధన, న్యాయవాద టాస్క్ ఫోర్స్" కూడా ఏర్పాటైందన్నారు. ఈ టాస్క్‌ఫోర్స్ దేశవ్యాప్తం గా విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని నొక్కి చెప్పే కార్యక్ర మాలను రూపొందించడానికి, అమలు చేయడానికి డేటా, సాక్ష్యం ఆధారిత విధానాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. మనం చూస్తున్న సమస్యలకు మూల కారణం హింస, ద్వేషం లేదా ఉదాసీనత అన్నారు. అయినా, రోజువారీ జీవితంలో ప్రయోజనం లేకపోవడమేనన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువకులు నావిగేషన్ సిస్టమ్ లేకుండా విమానాలను వదిలేస్తున్నట్లు ఉన్నత పాఠశాలలను దిశా నిర్దేశం లేకుండా వదిలేస్తున్నారని తెలిపారు. ఇది సంతోషక రమైన జీవితాలకు, తీవ్ర స్థాయి ఆందోళన, నిరాశకు దారితీస్తుందన్నారు. పాఠశాల స్థాయిలో దైహిక మార్గదర్శ కత్వం అనేక సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుందన్నారు.

ఈ సందర్భంగా మంచు లక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో రైతుల కంటే విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని విన్నప్పుడు నేను ఆశ్చర్యపోయానన్నారు. మొదట విన్నప్పుడు నమ్మలేకపోయానని తెలిపారు. ఆందోళన, నిరాశకు లోనుకాకుండా వారికి బోధిస్తూ, చిన్నారులకు సాధికారత కల్పించడానికి, శక్తి మేరకు ప్రతిదీ చేయాలన్నారు. కౌన్సెలింగ్ ద్వారా మంచి నడవడిక తీసుకురావడంలో ఐసీ3 ఇనిస్టిట్యూట్ దీర్ఘకాల విధానానికి మద్దతుదారునన్నారు.

ఐసీ3 ఇన్స్టిట్యూట్ సేవలందిస్తున్న అనేక రాష్ట్రాల్లో తెలంగాణకు ప్రాధాన్యత ఉంది. 2021లో, ఐసీ3 ఇన్స్టిట్యూట్ తెలంగాణ ప్రభుత్వ సాంఘిక, గిరిజన సంక్షేమ విద్యా సంస్థల సొసైటీలతో (టీఎస్డబ్ల్యుఆర్ఈఐఎస్) భాగస్వామ్యం కుదుర్చుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు కోఆర్డినేటర్‌లకు శిక్షణ ఇచ్చే ప్రణాళికతో 20 మంది అత్యంత నైపుణ్యం కలిగిన పాఠశాల ఉపాధ్యాయులకు ఒక సంవత్సర ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ (ఎంపవర్) ద్వారా శిక్షణ ఇచ్చింది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో 400 రెసిడెన్షియల్, అట్టడుగు పాఠశాలల్లో టీఎస్డబ్ల్యుఆర్ఈఐఎస్ పాఠశాలలు కాకుండా, తెలంగాణలోని సంస్థ శిక్షణ పొందిన కౌన్సెలర్లు జవహర్ నవోదయ విద్యాలయం, వట్టెం గ్రామం, మహబూబ్‌నగర్ వంటి అట్టడుగు వర్గాలకు అందించే పాఠశాలల్లో పనిచేస్తున్నారు.